పరిసరాల శుభ్రత అందరి బాధ్యత


పరమేశ్వరనగర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న అటవీ శాఖ అధికారులు


గొట్లగట్టులో ర్యాలీలో పాల్గొన్న కేజీబీవీ విద్యార్థినులు


పెద్దదోర్నాల స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు తదితరులు


కిట్స్ కాలేజీలో శ్రమదానంలో పాల్గొన్న ఎస్ఎస్ఎస్ యూనిట్

మార్కాపురం: స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలను ఆదివారం మార్కాపురం నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో చేపట్టారు. పారిశుద్ధ్య కార్మికులతో కలిసి ప్రజాప్రతినిధులు, అధికారులు పారిశుద్ధ్య పనుల్లో పాల్గొన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే వ్యక్తిగత శుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. డాక్టర్ శామ్యూల్ జార్జి ఇంజినీరింగ్ కళాశాలలో కార్యదర్శి ఆదిమూలపు విశాల్ ఆధ్వర్యంలో ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ యూనిట్ నేతృత్వంలో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపల్ రాజబాబు, డీన్ మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ సిబ్బందిపై మంత్రి ఆగ్రహం

ఆదివారం మార్కాపురం పట్టణంలో నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాల్లో పాల్గొన్న మున్సిపల్ శాఖామంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ మున్సిపల్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందస్తు ఏర్పాట్లు చేయకుండా నిర్లక్ష్యం వహించడంపై మండిపడ్డారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని కమిషనర్‌ను హెచ్చరించారు.

మార్కాపురం టౌన్: స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో చైర్మన్ అన్నా కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ నేతృత్వంలో శ్రమదానం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వి.కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ రంగనాయకులు, ఎన్ఎస్ఎస్ పీఓ పి.అనిల్‌కుమార్, హెచ్ఓడీలు పాల్గొన్నారు.

● తర్లుపాడు రోడ్డులోని డివైడర్, పార్కు వద్ద బీజేపీ నాయకులు స్వచ్ఛ భారత్ ఆవస్యకతను తెలిపి పార్కులో చెత్తా చెదారం తొలగించారు. కార్యక్రమంలో నాయకులు పైడిమర్రి శ్రీనివాసరావు, బొంతల కృష్ణ, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

పొదిలి రూరల్: గ్రామాలను శుభ్రంగా ఉంచుకోవాలిసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పంచాయతీ కార్యదర్శి శేషగిరి అన్నారు. ఆదివారం పొదిలి మండలంలోని తలమళ్ల పంచాయతీలో శ్రమదానం చేశారు. సర్పంచ్ సింగయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

తర్లుపాడు: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం గ్రామస్థులుగా మనందరి బాధ్యతని మండలంలోని సీతానాగులవరం సర్పంచ్ తాటికొండ ఆంజనేయులు పేర్కొన్నారు. ఆదివారం సచివాలయ సిబ్బందితో కలిసి స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం నిర్వహించారు.

కొనకనమిట్ల: మండలంలోని గొట్లగట్టు కేజీబీవీ ప్రిన్సిపాల్ రాఘవ సురేఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, బాలికలు గ్రామంలో స్వచ్ఛ భారత్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. పాఠశాల ఆవరణలో శ్రమదానం చేశారు.

యర్రగొండపాలెం: స్వచ్ఛ ఆంధ్రగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా ఆదివారం ముమ్మరంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటర్‌లో వైఎస్సార్ సీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ ఎం.బాలగురవయ్య, యర్రగొండపాలెం, పుల్లలచెరువు మండలాల వైఎస్సార్ సీపీ అధ్యక్షులు కె.ఓబులరెడ్డి, బి.వి.సుబ్బారెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా, రైతు సంఘం నాయకుడు వై.వెంకటేశ్వరరెడ్డి, ఈవోపీఆర్డీ ఈదుల రాజశేఖర రెడ్డి పాల్గొన్నారు.

పుల్లలచెరువు: చేయి చేయి కలుపుదాం, ఆరోగ్య బాటలో పయనిద్దాం అని అన్నారు ఎంపీడీవో మరియదాసు, 'స్వచ్ఛతా హి సేవ'లో భాగంగా ఆదివారం స్థానిక కేజీబీవీ పాఠశాలలో 'ఏక్ తారీఖ్ ఏక్ గంటా' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల పరిధిలో, పాఠశాలల పరిధిలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొని స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కార్యదర్శి బాలునాయక్, ప్రిన్సిపాల్ లిల్లీప్రకాశ్‌వాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

మండల వ్యాప్తంగా స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాలు

పెద్దదోర్నాల: స్వచ్ఛదేశంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ పాటు పడాలంటూ పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో ఆదివారం కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మోహనరావుతో పాటు మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు గంటా రమణారెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దర్శనం నాగయ్య, సచివాలయాల కన్వీనర్ గుండారెడ్డి రమణారెడ్డి, రమణారెడ్డి, కిరణ్ కిశోర్‌కుమార్ సిబ్బంది పాల్గొన్నారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో సూపరింటెండెంట్ భాస్కరకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముండ్లమూరు: కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపాల్ ఆవుల సునీత ఆదివారం స్వచ్ఛతహి సేవ కార్యక్రమం నిర్వహించారు. చిల్ల చెట్లను తొలగించేంచారు.

దొనకొండ: స్థానిక బస్టాండ్ సెంటర్‌లో సర్పంచ్ కొంగలేటి గ్రేస్‌రత్నకుమారి దేవానంద్ ఆధ్వర్యంలో స్వచ్ఛతహీ సేవా కార్యక్రమం పంచాయతీ సిబ్బంది ఆదివారం నిర్వహించారు. అవగాహన ర్యాలీ చేశారు. వార్డు సభ్యులు ముజాయిద్, రాజు, భట్టు, యోహాను పాల్గొన్నారు. స్థానిక రైల్వే స్టేషన్‌లో స్టేషన్ సూపరిండెంట్ జనార్దనరావు పరిసరాలు పరిశుభ్రం చేశారు.

దర్శి: అక్టోబర్ 1వ తేదీ నుంచి స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం పిలుపునిచ్చింది. స్థానిక ఎల్ఐసీ కార్యాలయం చుట్టు పక్కల లియాఫీ 2000 యూనియన్ నాయకులు స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టారు. లియాఫీ అధ్యక్షుడు ఎంవీ రెడ్డి, గౌరవ అధ్యక్షుడు పి. ప్రసాద్, వైవీ రెడ్డి, ఎం. ఏడుకొండలు, చిరంజీవిరెడ్డి, బి. తిరుపతి రెడ్డి, చల్లా లక్ష్మీనారాయణ, డీవీ రమణారెడ్డి పాల్గొన్నారు.

స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం

పెద్దారవీడు: మండలంలో కలనూతల, సుంకేసుల గ్రామాల్లో సర్పంచులు కొర్ర భూలక్ష్మి, గుడ్డెపోగు రమేష్ స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. అధికారులు, సర్పంచ్‌లు గ్రామంలోని వీధుల్లో తిరుగుతూ ప్రజలకు స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. సర్పంచ్‌లు మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో పీఎస్‌లు ఆర్ పెద్దిరాజు, యుగంధర్, ఎంపీటీసీ భూతపాటి అభ్రవతి, వైఎస్సార్ సీపీ నాయకులు కీరనాయక్, సచివాలయ ఉద్యోగులు కొర్ర శ్రీనునాయక్, అమీర్‌బాషా, మౌనిక, సుభానమ్మ, వలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

దర్శి: స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రిన్సిపాల్ అరుణ ఆధ్వర్యంలో ఆదివారం స్వచ్ఛత ఈసేవా కార్యక్రమం నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత వలన కలిగే ఉపయోగాల గురించి విద్యార్థులకు ప్రిన్సిపాల్ అరుణ అవగాహన కలిగించారు.

కంభం: కంభం పట్టణంలో మాజీ సైనికుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో, ఎంపీడీఓ ప్రసాద్‌బాబు, కంభం, కందులాపురం సర్పంచులు పల్నాటి బోడెయ్య, బత్తుల తిరుపాలమ్మ(రజని) ఆధ్వర్యంలో కంభం బస్టాండ్, కూరగాయల మార్కెట్, కందులాపురంలో, ఎన్‌సీసీ విద్యార్థులు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమాల్లో ఈఓఆర్డీ విజయలక్ష్మి, ఉపసర్పంచ్ సయ్యద్ ఖాసిం, ఎంపీటీసీలు రఫీ, ఆనంద్, ఏఎంసీ మాజీ చైర్మన్ నెమలిదిన్నె చెన్నారెడ్డి, మాజీసైనికులు షేక్ వలి, అంకయ్య, పుల్లయ్య, పాండు, పోలయ్య, రమణయ్య, కొండయ్య, చెన్నయ్య, ఏఐటీయుసి నాయకులు మహమ్మద్ ఇబ్రహీం పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్: ప్రతి ఒక్కరూ పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవాలని సంజీవరాయుడుపేట ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రాజశేఖర్‌గౌడ్ సూచించారు. పరమేశ్వరనగర్ గ్రామంలో ఆదివారం శ్రమదానంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎఫ్ఎస్ఓ ఇంద్రసేనారెడ్డి, ఎఫ్‌బీఓలు అంకయ్య, చాంద్‌బాషా, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.


తలమళ్లలో రోడ్ల వెంట పిచ్చిమొక్కలు తొలగిస్తున్న గ్రామస్తులు


సీతానాగులవరంలో పిచ్చిమొక్కలు తొలగిస్తున్న సర్పంచ్, గ్రామస్తులు


యర్రగొండపాలెంలో రోడ్డును శుభ్రపరుస్తున్న నాయకులు, అధికారులు


కలనూతలలో ర్యాలీ నిర్వహిస్తున్న సచివాలయ ఉద్యోగులు


దర్శి: నినాదాలు చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు


దర్శి: ఎల్ఐసీ కార్యాలయం చుట్టూ శుభ్రం చేస్తున్న యూనియన్ నాయకులు


కంభంలో శ్రమదానం చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు


ముండ్లమూరు:పాఠశాలలో చెట్లను తొలగిస్తున్న ప్రిన్సిపాల్ సునీత


పుల్లలచెరువులో కేజీబీవీ పాఠశాల పరిధిలో ఏక్‌తారీఖ్ ఏక్‌గంటా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న అధికారులు


దొనకొండ: కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్

క్లుప్తంగా

గోప్యంగా జాలర్ల సంఘ ఎన్నిక


జాలర్ల సంఘం ఎన్నికల నోటీసు

కురిచేడు: కురిచేడు జాలర్ల సంఘం ఎన్నికలు గోప్యంగా జరపాలని ఫిషరీస్ అధికారులు పథక రచన చేశారు. జిల్లా ఎన్నికల అధికారి జారీ చేసిన నోటీసు బహిర్గతం కాకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. కేవలం ఎంపీడీఓ కార్యాలయంలోని నోటీసు బోర్డులో మాత్రమే ఉంచి ఎన్నికలు నోటిఫికేషన ఇచ్చినట్లు చెప్పుకునే ప్రయత్నంచేశారు. పాత్రికేయులకు తెలియకుండా జాగ్రత్త పడటం వెనుక ఆంతర్యమేమిటని జాలర్ల సంఘం సభ్యులు కొందరు గుసగుసలాడుకుంటున్నారు. కలెక్టర్ ఉత్తర్వులు అందిన తేదీన కూడా నోటీసులో వేయలేదు అంటే అధికారుల చిత్తశుద్ధికి అద్దం పడుతుంది. కాగా ఈ నెల 17వ తేదీ ఉదయం 9 గంటలకు స్థానిక వైఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నికలు జరుగుతాయని తెలిపారు.

నేడు సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

గిద్దలూరు రూరల్: కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేసినందుకుగాను కృతజ్ఞతగా స్థానిక ఎమ్మెల్యే అన్నా రాంబాబు ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 11 గంటలకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పట్టణంలోని రాచర్ల గేటు సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహం వద్ద క్షీరాభిషేకం నిర్వహించనున్నట్లు ఏపీఎన్జీఓ సంఘ గిద్దలూరు అధ్యక్షుడు నరేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరు కావాలని ఆయన కోరారు.

వినియోగదారుల రక్షణ సమితి అధ్యక్షుడిగా రామారావు



పొదిలి: వినియోగదారుల రక్షణ సమితి సర్వసభ్య సమావేశం ఆదివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించారు. నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ధర్నాసి రామారావు(ప్రభుత్వ న్యాయవాది) ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా జేఎస్.జహంగీర్ బాష, నందిగామ అపర్ణ, ప్రధాన కార్యదర్శిగా జేబీ షా, జాయింట్ సెక్రటరీగా మేడా నరసింహారావు, డిప్యూటీ సెక్రటరీగా ఓడీ షకీల, కోశాధికారిగా పి.నాగేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా భూమా రాంబాబు, పీఆర్ఓలుగా మేడా చిన్న సుబ్బారావు, సామంతపూడి పరమేశ్వరరావు ఎన్నికయ్యారు.


మార్కాపురంలో ప్రత్యేక అలంకరణలో పోలేరమ్మతల్లి

పోలేరమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

మార్కాపురం టౌన్: మార్కాపురం పట్టణ శివారులోని అల్లూరి పోలేరమ్మ ఆలయంలో అమ్మవారికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి మూలవిరాట్‌ను ఆలయ అర్చకుడు వెంకటేశ్వర్లు ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చన, అభిషేకాలు, పూజలు చేశారు. భక్తులు ఆలయ ప్రాంగణంలో పొంగళ్లు పెట్టి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. ఏర్పాట్లను ఆలయ ఈవో చెన్నకేశవరెడ్డి, ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది, తదితరులు పర్యవేక్షించారు.

కొనకనమిట్ల: మహాలయ పక్షాన్ని పురస్కరించుకొని మండలంలోని గొట్లగట్టు, గార్లదిన్నె గ్రామాల్లో ఆదివారం గ్రామ దేవత పోలేరమ్మ తల్లికి ఉత్సవం నిర్వహించి పొంగళ్లు పెట్టారు. సకాలంలో వర్షాలు పడి గ్రామం పాడి పంటలతో పచ్చగా ఉండాలని కోరుతూ మొక్కులు చెల్లించారు.


గొట్లగట్టులో పోలేరమ్మ ఆలయం వద్ద భక్తులు

తర్లుపాడు: మండల కేంద్రమైన తర్లుపాడులో గ్రామప్రజల ఇలవేల్పు అంకాళమ్మకు ఆదివారం పూజలు నిర్వహించారు. అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు అమ్మవారికి పొంగళ్లు పెట్టి మొక్కులు చెల్లించారు.

పెద్దలను గౌరవించాలి


లింగారెడ్డి కాలనీలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న న్యాయవాదులు

పొదిలి: పెద్దలను గౌరవించడం, ఆదరించటం అనే సంప్రదాయం సమాజంలో రోజురోజుకూ పెరగాలని వక్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక జూనియర్ కళాశాల ఆవరణలో నవ్వులు, పువ్వులు వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో పెద్దలను సన్మానించారు. కార్యక్రమంలో షేక్.మదార్‌వలి మాట్లాడుతూ కని, పెంచి పెద్ద చేసి విద్యా బుద్ధులు నేర్పించినప్పటికీ వారు పెద్దలను సరిగ్గా చూడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్తి కోసం దాడులకు కూడా తెగబడుతున్నారన్నారు. వృద్ధుల కోసం చట్టాలు ఉన్నా, వాటిపై పౌరుల్లో అవగాహన కొరవడిందన్నారు. సుఖమయ జీవితానికి నవ్వుతూ బతకాలని, కోపం, అహంకారం, ద్వేషం వదులుకోవాలని సూచించారు. రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తూ ఆరోగ్యకరమైన జీవితం గడపాలన్నారు. అనంతరం రిటైర్డ్ తెలుగు పండిట్ మాచాబత్తుని గోవిందయ్య తదితరులను సన్మానించారు. కార్యక్రమంలో వాకర్స్ సంఘ సభ్యులు కరీముల్లా బేగ్, జావేద్, షకూర్, అల్లూరయ్య, లక్ష్మి, బుర్రి శ్రీను పాల్గొన్నారు.

గిద్దలూరు రూరల్: సీనియర్ సిటిజన్లను గౌరవించాలని వీఆర్‌ఓల సంఘ అధ్యక్షుడు వైపీ రంగయ్య పేర్కొన్నారు. ఆదివారం ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో సీనియర్ సిటిజన్లను సన్మానించారు. ఈ సందర్భంగా వీఆర్‌ఓల సంఘ అధ్యక్షుడు మాట్లాడుతూ.. ఎంతో అనుభవం కలిగిన పెద్దల నుంచి మనం ఎంతో నేర్చుకోవాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎలక్షన్ డీటీ భారతిబాయ్, ఎలక్షన్ సీనియర్ సహాయకులు భాస్కర్‌రావు, వీఆర్‌ఓలు వెంకటేశ్వర్లు, బొర్రా వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

దర్శి: రాష్ట్రఎన్నికల అధికారి సూచనల మేరకు దర్శి ఎన్నికల అధికారి, డిప్యూటీ తహసీల్దార్ దేవ ప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం నిర్వహించారు. శతాధిక వృద్ధురాలు పర్రె రాములమ్మను సన్మానించారు. మాజీ ఎంపీటీసీ కరిపిరెడ్డి సుబ్బారెడ్డి, ముప్పూరి బ్రహ్మయ్య, సితార అల్లూరయ్య, మల్లీ రామకృష్ణ పాల్గొన్నారు.


గిద్దలూరులో సీనియర్ సిటిజన్లను సన్మానిస్తున్న రెవెన్యూ సిబ్బంది

వృద్ధులకు పండ్లు పంపిణీ

తర్లుపాడు: వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని లింగారెడ్డి కాలనీలో సిరి వృద్ధాశ్రమంలో ఆదివారం మండల న్యాయసేవా సంస్థ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. వృద్ధుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో న్యాయవాదులతోపాటు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు అనీల్‌రాజ్, నిర్వాహకుడు డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.


పొదిలిలో రిటైర్డ్ తెలుగు పండిట్ గోవిందయ్యను సన్మానిస్తున్న సభ్యులు

ఉచిత వైద్యం అభినందనీయం


కంభంలో వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అన్నా

కంభం: సూపర్ స్పెషాలిటీ వైద్యులతో ఉచితంగా వైద్య సేవలు అందించడం అభినందనీయమని గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు పేర్కొన్నారు. ఆదివారం రాధాస్వామీ సత్సంగం ఆధ్వర్యంలో స్థానిక వైజంక్షన్‌లోని ఆల్ఫా హైస్కూల్లో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్యశిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. వైద్యశిబిరానికి సుమారు 2 వేల మంది రోగులు హాజరుకాగా వారిని వైద్యులు పరీక్షించి మందులు పంపిణీ చేశారని కంభం బ్రాంచ్ కార్యదర్శి చైతన్యరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ సత్యప్రసాద్, ఏఎంసీ మాజీ చైర్మన్ నెమలిదిన్నె చెన్నారెడ్డి, సూపర్ స్పెషాలిటీ వైద్యులు కర్నాటి భాస్కర్‌రెడ్డి, సులేఖ, విజయశేఖర్, కిషోర్ కుమార్, ప్రీతమ్, శివశాంతి, సురేఖా రెడ్డి, భాస్కర్ రెడ్డి, జయంతి మహిమ, శరణ్, విజయలక్ష్మి, రోహిణి సూరత్‌ప్యారీ, మహత ప్రసాద్, రమాదేవి, స్మిత, అరుణ, నటరాజన్, వెంకట్ సాయి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ఖాజీగా మంచి పేరు తెచ్చుకోండి



ఎమ్మెల్యే కేపీ నుంచి నియామక పత్రం అందుకుంటున్న సత్తార్

మార్కాపురం: మార్కాపురం పట్టణ, మండల ఖాజీగా షేక్ అబ్దుల్ సత్తార్‌కు నియామక పత్రాన్ని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో అందించారు. మంచి పేరు తెచ్చుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం సత్తార్ ఎమ్మెల్యేపాటు మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ, వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, డాక్టర్ మగ్బుల్ బాష, రహ్మతుల్లా తదితరులను సన్మానించారు.

1150 మందికి వైద్య పరీక్షలు


వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న చేరెడ్డి వెంకటేశ్వరరెడ్డి

బేస్తవారిపేట: మండలంలోని గలిజేరుగుళ్లలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు, సీవీరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ చేరెడ్డి వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. నరసరావుపేట జీబీఆర్ వైద్యశాల డాక్టర్ జి.కిరణ్‌కుమార్‌రెడ్డి, శాంతిరామ్ వైద్యశాల డాక్టర్లు కిరణ్మయిరెడ్డి, హరిణి, కాస్మోటిక్ డెంటల్ సర్జన్ చెప్పల్లి యశ్వంత్‌కుమార్‌రెడ్డి 1150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.